జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 22 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంకు వినతి

**తుంగతుర్తి, మార్చి 21,(ప్రజా జ్యోతి)** తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన జూనియర్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాల కొరకు, అదేవిధంగా నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. శుక్రవారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నిధులు మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే సామెల్ తెలిపారు.






- వర్షం కురుస్తుదంటేనే విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది ఆందోళన
- స్లాబ్ పెచ్చులు ఊడి ఇనుపరాడ్లు దర్శనమిస్తున్న వైనం..
- వైద్యశాల గోడల నెర్రికల్లో మొలిచిన రావిచెట్లు విధులు నిర్వహించేందుకు భయాందోళనలు చెందుతున్న సిబ్బంది
- నూతన ఆరోగ్య కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభం చేయాలని పలువురు డిమాండ్
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు

వివరాలు 7లో..

# నిడమనూరు ప్రాథమిక వైద్యశాలకు..
# సుస్తి



## ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు

నిడమానూరు, మార్చి 21(ప్రజాజ్యోతి) : ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని కలిగించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి నిర్మించినప్పటికీ నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. 2001లో అప్పటి హోం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 10 పడకల ఆస్పత్రిని నిడమానూరులో ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనానికి గత నాలుగేళ్ల క్రితం మరమ్మతులు చేసినప్పటికి వైద్యశాల ప్రధాన ద్వారానికి లోపలి భాగంలో ముందు ,హాల్ లోపల ఎక్స్‌రే రూమ్‌లో పెచ్చులు ఊడి పడుతున్నాయి. అదేవిధంగా ఆపరేషన్ థియేటర్ తో పాటు , స్టోర్ రూంలల్లో పెచ్చులు ఊడి ఇనుపరాడ్ దర్శనమిస్తుతున్నాయి. మరమ్మతులకు నిధులు మంజూరు చేసినా నాసిరకంగా పనులు చేయడం వల్లన పూర్తిగా గోడలు బీటలువారడంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు భయాందోళనలు చెందుతు న్నారు. అలాగే సిబ్బంది కోసం నిర్మించిన

## శ్రీ జయ లాబరేటరీస్ పరిశ్రమను శాశ్వితంగా మూసివేయాలని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

- పరిశ్రమ వెనక భాగంలో ఊరుతున్న వ్యర్థజలాలు కనిపించకుండా కప్పు ఏర్పాటు



వివరాలు 9లో..

**చౌటుప్పల్, మార్చి 21 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామం పరిధిలో ఉన్న శ్రీ జయ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసి వేయాలని కోరుతూ బాధిత రైతులు హైకోర్టును

## నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్



- జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి - పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ భవానిని, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి - బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా..? - కేజీబీవీలో సమస్యలు ఏంటని ప్రశ్నించిన కలెక్టర్..

వివరాలు 2లో..

## స్వయంగా రంగంలోకి దిగిన సబ్ కలెక్టర్

- మొండి బకాయిదారుల ఆస్తులు సీజ్



**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):** నోటీసులు ఇచ్చినా స్పందించని మొండిబకాయిదారుల భరతం పట్టేందుకు శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. పలువురి ఆస్తులను సీజ్ చేశారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది, ఒకటవ పట్టణ పోలీసుల బందోబస్తు నడుమ నార్కట్ పల్లి - అద్దంకి ఫ్లైఓవర్ పక్కన ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ ను, మిర్యాలగూడ ఫంక్షన్ హాల్ ను, మదీనా కాంప్లెక్స్ ను సీజ్ చేశారు. పట్టణంలోని వివిధ వాణిజ్య సముదాయాలు, కళాశాలలు, ఫంక్షన్ హాల్ లో పెట్రోల్ బంకుల వారు సుమారు వందమంది రెడ్ నోటీస్ అందుకున్న వారు ఉండగా వారి బకాయి 2కోట్ల 78 లక్షల 85వేల 892 రూపాయలు ఉంది. నోటీసులు అందించి గడువు దాటిపోయినను మొండి బకాయి దారుల నుండి స్పందన లేకపోవడంతో, నిబంధనలు మేరకు ఆస్తులు జప్తు చేసే కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గృహాల యజమానులు కూడా నిర్ణీత గడువులు పన్నులు చెల్లించకపోతే వారి ఇళ్ళకు నీరు,విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, డిఇ వెంకన్న, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు భేష్

- జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి
- పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ భవానిని, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా..?
- కేజీబీవీలో సమస్యలు ఏంటని ప్రశ్నించిన కలెక్టర్..
- కేజీబీవీ విద్యార్థినీలకు పలు ప్రశ్నలు వేయడం ద్వారా జవాబులు రాబట్టిన కలెక్టర్
- విద్యార్థినీలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమ పద్ధతిలో చదవాలి





**నాంపల్లి,మార్చి,21(ప్రజాజ్యోతి):**మండలంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఈడిడి,ఏఎన్సి తో పాటు అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేయడమే కాకుండా ,ఏ ఆసుపత్రిలో లేనివిధంగా నాంపల్లి పీహెచ్సి లో 7 మంది ఇన్ పేషెంట్లు ఉండడం చూసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన ఇన్ పేషెంట్లతో మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని ?డాక్టర్ అందర్నీ పరీక్షిస్తున్నారా? అని అడిగారు. డాక్టర్ భవాని మేడం మంచి వైద్య సేవలు అందిస్తున్నారని, అందువల్ల తాము నాగర్ కర్నూల్ నుండి ,హైదరాబాద్ నుండి వచ్చామని ఇద్దరు పేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు.కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హెచ్ సి ని సందర్శించే సమయానికే 73 మంది ఓపి పేషెంట్లు వైద్య సేవలు పొందడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని అభినదించారు. డాక్టర్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి రోగులు ఆసుపత్రికి వస్తున్నారని? అడిగారు. బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా ? అక్కడ సమస్యలు ఏంటని ప్రశ్నించగా? విద్యార్థినిలు చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్ భవాని సాగర్ జిల్లా కలెక్టర్ తెలుపగా, బాలికలు రక్తహీనతతో బాధపడకుండా వారికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రి పరిధిలో ఇప్పటివరకు జరిగిన శిశు మరణాల సంఖ్యను అడుగగా గత సంవత్సరం డిసెంబర్ వరకు 6 కేసులు నమోదు కాగా, అనంతరం ఈ మూడు నెలల్లో ఎలాంటి శిశు మరణాలు లేవని డాక్టర్ తెలిపారు.శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని , రక్తహీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లకుండా తగువిధంగా తాగు నీటితో పాటు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఆటో క్లేవ్, ఫీటల్ డాప్లర్ ,సర్జికల్ పరికరాలను మంజూరు చేశారు. నాంపల్లి కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీజిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, డైనింగ్ ,తరగతి గదులు, భోజనం అన్నిటిని పరిశీలించారు.వంటగదితో పాటు, డైనింగు, పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ,ప్రత్యేకించి గ్యాస్ స్టవ్ ను రోజు శుభ్రం చేయాలని సూచించారు. 5వ,10వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలు ప్రత్యేకంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, క్రమ పద్ధతిలో లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్తినిలకు పలు ప్రశ్నలు వేయడం ద్వారా జవాబులు రాబట్టి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, ఎంపీడీవో శ్రీనివాస శర్మ, ఎంపీఓ ఝాన్సీ, కేజీబీవీ స్పెషల్ అధికారి, తదితరులు ఉన్నారు.

# నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**విద్యార్థినిలు ప్రత్యేకంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలి, క్రమ పద్ధతిలో లక్ష్యసాధనకు కృషి చేయాలి**

**నాంపల్లి ప్రజలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి వైద్య అందించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**









**నల్గొండ మార్చి 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి వైద్య సేవలందిస్తున్నందుకుగాను పీహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ భవాని ని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఈ డి డి, ఏ ఎన్ సి తో పాటు అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేయడమే కాకుండా, ఏ ఆసుపత్రిలో లేని విధంగా నాంపల్లి పీ హెచ్ సి లో 7 మంది ఇన్ పేషెంట్లు ఉండడం చూసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన ఇన్ పేషెంట్లతో మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని..... ?డాక్టర్ అందర్నీ పరీక్షిస్తున్నారా......? అని అడిగారు. డాక్టర్ భవాని మేడం మంచి వైద్య సేవలు అందిస్తున్నారని అందువల్ల తాము నాగర్ కర్నూల్ నుండి, హైదరాబాద్ నుండి వచ్చామని ఇద్దరు పేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు. కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హెచ్ సి ని సందర్శించే సమయానికే 73 మంది ఓపి పేషెంట్లు వైద్య సేవలు పొందడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని అభినదించారు. డాక్టర్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి రోగులు ఆసుపత్రికి వస్తున్నారని......? అడిగారు. బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా...... ? అక్కడ సమస్యలు ఏంటని ప్రశ్నించగా.....? విద్యార్థినిలు చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్ భవాని సాగర్ జిల్లా కలెక్టర్ తెలుపగా, బాలికలు రక్తహీనతతో బాధపడకుండా వారికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రి పరిధిలో ఇప్పటివరకు జరిగిన శిశు మరణాల సంఖ్యను అడిగగా గత సంవత్సరం డిసెంబర్ వరకు 6 కేసులు నమోదు కాగా, అనంతరం ఈ మూడు నెలల్లో ఎలాంటి శిశు మరణాలు లేవని డాక్టర్ తెలిపారు. శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, రక్తహీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లకుండా తగువిధంగా తాగు నీటితో పాటు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఆటో క్లేవ్, ఫీటల్ డాప్లర్, సర్జికల్ పరికరాలను మంజూరు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, డైనింగ్, తరగతి గదులు, భోజనం అన్నిటిని పరిశీలించారు. వంటగదితోపాటు, డైనింగు, పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ,ప్రత్యేకించి గ్యాస్ స్టవ్ ను రోజు శుభ్రం చేయాలని సూచించారు. 5 వ తరగతి, 10 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలు ప్రత్యేకంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, క్రమ పద్ధతిలో లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్తినిలకు పలు ప్రశ్నలు వేయడం ద్వారా జవాబులు రాబట్టి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నాంపల్లి తహసిల్దార్ జి .దేవా సింగ్, ఎంపీడీవో శ్రీనివాస శర్మ, ఎంపీఓ ఝాన్సీ, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ...

- ఇక రయ్ రయ్ మంటూ దూసుకెల్లడమే
- ఎమ్మెల్యే కృషితోనే రోడ్ల అభివృద్ధి
- తుంగతుర్తి నియోజకవర్గం మహర్దశ ఘనత ఆయనదే
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి






**తుంగతుర్తి, మార్చి 21,(ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ కృషితో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ఎన్నికల ప్రచారంలో భాగంగా చెప్పిన మాట ప్రకారం తిమ్మాపురం నుండి సంగెం, నూతనకల్ వరకు, తుంగతుర్తి నుండి రావులపల్లి ఎక్స్ రోడ్ తండా వరకు డబల్ రోడ్ల విస్తరణ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు వెళ్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే రెండేళ్లలో తుంగతుర్తి రూపురేఖలు మార్చడం ఖాయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హడావుడి ప్రొసీడింగ్స్ తీసుకువచ్చి శంకుస్థాపనలు చేస్తే.. ఎమ్మెల్యే మందుల సామెల్ ఎలాంటి హడా వుడికి పోకుండా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి సమానంగా జరుగుతొందన్నారు. జిల్లా మంత్రుల సహకారంతో ఎమ్మెల్యే తుంగతుర్తిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# నిడమనూరులో ప్రారంభమైన పది పరీక్షలకు -ఎంఈవో వెంకన్న నాయక్



**నిడమనూరు,మార్చి21(ప్రజాజ్యోతి):** ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభించినట్లు నిడమానూరు ఎంఈవో ఎంఈవో రావూరి వెంకన్న నాయక్ అన్నారు.మార్చి 21న ప్రారంభమైఎప్రిల్ 04వతేదీ వరకు నిడమానూరు మండలంలో పదొావతరగతి పరీక్షలు జరుగనున్నట్లు ఎంఈవో లావూరి వెంకన్ననాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విధ్యాధికారి లావూరి వెంకన్న నాయక్ మాట్లాడుతూ పది పరీక్షలు మార్చి21 నుంచి ఏప్రిల్ 04వతేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి . అదేవిధంగా ఇందులో భాగంగా 21న తెలుగు పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు. అదేవిధంగా నిడమనూరు మోడల్ స్కూల్, నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఫ్లైయింగ్ స్కాడ్ నర్సింహ నల్లగొండ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలు ప్రశాంతం వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.మండలంలోని ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్49మందికి గాను 49హజరైయ్యారు.అదేవిధంగా ఆదర్శపాఠశాల లో168మందికి గాను ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యాడు.అదేవిధంగా నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో 167మందికి గాను ఒక విద్యార్థి గైర్హాజరు కావడంతో మండలంలో పది పరీక్షలో ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు తెలిపారు.ఎస్ ఎస్ సి పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లతో పాటు ముగ్గురు సూపరింటెండె ంట్ లు,ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు, ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు నియమించినట్లు నిడమనూ రు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు.అదేవిధంగా పది పరీక్షాలకు సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ సూచించారు. మండలంలో ఎస్ఎస్ సి పరీక్షలకు మొత్తం 384విద్యార్థులకు గాను382మంది హాజరైయ్యారు.మిగితా ఇద్దరు గైర్హాజరు అదేవిధంగా విధ్యార్థులు అర గంట ముందు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు . అదేవిధంగా ఒక నిమిషం పరీక్షా సమయానికి అలస్యమైన పరీక్షా కేంద్రాలకు లోపలికి అనుమతి లేకుండా పోయేది.అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్, నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధ్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్ లకు మండల విధ్యాధికారి లావూరి వెంకన్న నాయక్ సూచించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించినట్లు తెలిపారు. వారివెంట చీఫ్ సూపరింటెండెంట్ లుడి. గౌతమ్,బి.నిర్మల ,కృష్ణయ్య, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు నాగిరెడ్డి, డి వెంకన్న,ఆర్ శ్రీనివాస్ లు ఉపాధ్యాయులు,తదితరులు,పాల్గొన్నారు.





## నడిగూడెంలో చలివేంద్రంను ప్రారంభించిన: ఎంపీడీవో




**నడిగూడెం, మార్చి 21, ప్రజా జ్యోతి:**ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నడిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో దాసరి సంజీవయ్య శుక్రవారం ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీటిని అందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నడిగూడెం పంచాయతీ కార్యదర్శి ఉమారాణిని ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: బెల్లంకొండ




**నడిగూడెం, మార్చి 21, ప్రజా జ్యోతి:**తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేసి, ప్రశ్నించే గొంతుకులను అడ్డుకుంటుందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సిపిఎం నాయకులను నడిగూడెం పోలీసులు శుక్రవారం ముందస్తు చేసి స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ మల్ల వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాన్ కిషోర్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు,డివైఎఫ్ఐ నాయకులు జమ్మి ఎల్లయ్య ఉన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా పది పరీక్షలు

- 5గురు గైర్హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో శుక్రవారం మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ మండలంలో 12 పరీక్షా కేంద్రాలలో 2737 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా , ఐదు గురు గైర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తుండగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి ఒడిదుడుకులు జరగకుండా అధికారులు పూర్తిస్థాయి విధులు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లోని పరీక్ష కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పరిశీలించారు.ప్రతి రూమ్ ను తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును , విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. వైద్య శిబిరం వద్దకు వెళ్లి మెడికల్ సిబ్బందికి తగు సూచనలు అందజే శారు. ఆయన వెంట తహసిల్దార్ కే. హరిబాబు, మండల విద్యాశాఖ అధికారి ఎల్. బాలు నాయక్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ధర్మనాయక్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ తావూరియా లు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ




**నిడమనూరు, మార్చి 21 (ప్రజాజ్యోతి):**లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమానూరు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిడమానూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలే డేవిడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో రంజాన్ సందర్భంగా మసీద్ ఆవరణలో ఉర్దూ స్కూల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలే డేవిడ్,లయన్స్ క్లబ్ ఎక్స్ అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్,మెరుగు మధు,సింగిరి కొండ కిషన్ ,నేతాల వెంకటేశ్వర్లు,కార్యదర్శి చిత్రం అశోక్ ,కోశాధికారి లయన్స్ మేకసత్తిబాబు,తదితరులు,పాల్గొన్నారు

## తొలి రోజు పది పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

**నాంపల్లి,మార్చి,21(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పది పబ్లిక్ పరీక్ష మొదటి రోజు తెలుగు ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి కె. మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ సెంటర్లో 180 విద్యార్థులకు 01 గైహాజరు కాగా, ఆదర్శ పాఠశాల సెంటర్లో 165 మంది విద్యార్థులకు 165మంది విద్యార్దులు 99.9శాతం ఎగ్జామ్ కు హాజరైనట్లు ఆయా ఎగ్జామ్ సెంటర్ల చీప్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు తెలిపారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని వినతి



**నాంపల్లి,మార్చి,21,(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కేంద్ర కమిటీ పిలుపు మేరకు అన్ని మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధర్నా అనంతరం మెడికల్ ఆఫీసర్ భవాని కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించి కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా కమిటీ సభ్యురాలు సిర్ర మమత, యాదమ్మ, అరుణ, సైదమ్మ ,కవిత, సునీత, లలిత, అండాలు, రేణుక, శంకరమ్మ, అంజమ్మ, పద్మ,,తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**నాంపల్లి,మార్చి,21(ప్రజా జ్యోతి):**ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కు వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న కార్మికుల మీద ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం దారుణమని, అరెస్టులు చేయడం సబబు కాదన్నారు.

# ప్లీజ్ కేంద్రం నిధులు ఆగిపోతాయి...

# సకాలంలో పన్నులు చెల్లించండి

- మిర్యాలగూడ అభివృద్ధి లో భాగస్వాములు కండి
- అయినా మారకపోతే సీరియస్ యాక్షన్ తప్పదు
- సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్




**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ అభివృద్ధి కోసం రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఆగిపోయే ప్రమాదం పొంచి ఉంది దయచేసి బకాయిదారులు వెంటనే పనులు చెల్లించి సహకరించాలని కోరారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ మాలెంపాటి అమిత్ నారాయణ్. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం మున్సిపాలిటీ పరిధిలో 10 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేశామని. ఈ సంవత్సరం 10 కోట్లు పన్ను వసూలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. కానీ ఇప్పటివరకు 7 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయని, మరో మూడు కోట్లు వసూలు కావాల్సింది ఉందన్నారు. ఆ పది కోట్లు వసూలు అయితేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పట్టణ అభివృద్ధి కోసం వచ్చే నిధులు సక్రమంగా వస్తాయన్నారు. ముఖ్యంగా కేంద్రం నుండి వచ్చే15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 5నుంచి 10 కోట్లు మిర్యాలగూడ అభివృద్ధి కోసం విడుదల కావాలంటే నిబంధనల ప్రకారం ఆస్తి పన్ను వసూలు నూరు శాతం ఉండాలని అన్నారు. పన్ను వసూలు కాకపోతే నిధులు వెనక్కి పోయే ప్రమాదం ఉందని, దీంతో మిర్యాల గూడ అభివృద్ధి కుంటు పడుతుంది అని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధిలో భాగస్వా ములు కావాలన్నారు. సుమారు వందమంది మొండిబకాయదారులకు ఇప్పటికే రెడ్ నోటీస్ అందజేయడం జరిగిందని, దానికి కూడా స్పందించ కపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సక్రమంగా పన్నులు చెల్లించినప్పుడే సౌకర్యా లపై అధికారులను నిలదీ సే హక్కు ఉంటుందని అన్నారు. కేవలం పది రోజులు మాత్రమే వ్యవధి ఉందని ఈ లోగాదయచేసి ప్రతి ఒక్కరు నిర్ణీత సమయం లో పన్నులు చెల్లించి మిర్యాలగూడ అభివృద్ధికి సహకరించా లని కోరారు. స్పందించని పన్ను బకాయిదారులపై చర్యలు తీవ్రంగా ఉంటా యని సున్నితంగా హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసీల్దార్ కే. హరిబాబు ఉన్నారు.

## వెల్ఫేర్ బోర్డు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదారిన ప్రభుత్వం వేరే శాఖలకు మళ్లించడం సరి అయినది కాదని అన్నారు
- కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్



**మునగాల మార్చి 21 (ప్రజా జ్యోతి):-** సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరుగు మహా ధర్నాకు. భవన నిర్మాణం, హమాలి, ట్రాన్స్పోర్టు, బీడీ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, వేల్ఫార్ బోర్డు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. చేపట్టిన ధర్నాకు పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం సరియైనది కాదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, వెల్ఫ ర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్లకు సంవత్సరమునకు 12000 /- రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు 5000/- రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘం బీసీ డబ్ల్యూ సి మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, నాయకులు షేక్ సైదా, షేక్ జాన్ బాషా, బచ్చలకూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వినతి



**నిడమనూరు,మార్చి21(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ అరవింద్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిడమనూరు మండల అధ్యక్షురాలు బారెడ్డి అనుషారెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలన్నారు.ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు.అదేవిధంగా సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షురాలు అనూష రెడ్డి,కార్యదర్శి మమత, ఉపాధ్యక్షురాలు ధనమ్మ,విజయలక్ష్మి, గోవిందమ్మ, నాగమణి,సలోమి, సుజాత,మంజుల,సుశీల,షహీనా,అండాలు,కమలమ్మ,యశోద, శశికళ, లక్ష్మీ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**మునగాల మార్చి 21 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం విజయ రాఘవపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో వేస్తున్న సిసి రోడ్డును మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ల సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు మంజూరు కావడం జరిగిందని ఆ నిధులతో మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీను మండల ప్రధాన కార్యదర్శి కొక్కు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి పిచ్చయ్య, మల్సూర్, సుంకరి రమేష్, మరియు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, గోదాటి నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.11

# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

**- కులవృత్తిని నమ్ముకొని పేదరికంలోని మగ్గుతున్న రజకులు**
**- అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదు**
**- ప్రభుత్వ బడ్జెట్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి**
**- రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము**

**కోదాడ టౌన్, మార్చి 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని, ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలను రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని



ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు . మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని ,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు.

# గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతుకు 5 కోట్ల 10 లక్షలు విడుదల

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ మార్చి 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకుగాను, తాగునీటి బోర్లు, చేతిపంపులు, పైపులైన్లు, తాగునీటి ట్యాంకుల మరమ్మతు కు గాను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 827 తాగునీటి పనులు చేపట్టేందుకు డిఎంఎఫ్ టి నిధుల నుండి 5 కోట్ల 10 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో తాగునీటి చేతిపంపులతో పాటు, బోర్లను రిపేర్ చేయించాలని, అదేవిధంగా పైపులైన్ల మరమ్మత్తు చేయించడం, సింగిల్ ఫేస్, త్రి ఫేస్ మోటార్ల మరమ్మత్తు , ఓహెచ్ఎస్ ఆర్ ల ను మరమ్మతు చేయించాలని ఆమె ఆదేశించారు .ఈ పనులన్నింటిని సంబంధిత ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, పనులు చేపట్టే ముందు పూర్తి అంచనాలు తయారుచేసి ముందస్తు అనుమతి తీసుకొని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో సహా బిల్లులు సమర్పించాలని, గతంలో చేపట్టిన పనులు తిరిగి చేపట్టకూడదని, వేరే పథకాలలో చేపట్టిన పనులు డిఎంఎఫ్ టి నిధుల కింద చేపట్టకూడదని ఆమె స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి లో తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న ఉద్దేశంతో



జిల్లా ఇన్చార్జి మంత్రి  అనుమతితో డిఎంఎఫ్టి ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందని, అందువలన ఎక్కడ తాగునీటికి సమస్య రాకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి**



**సూర్యాపేట టౌన్,మార్చి 21(ప్రజాజ్యోతి):** భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీల ను పట్టించుకోలేదని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ,బీసీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు.గణన 42 శాతం ఉందని వారికి కూడా రిజర్వేషన్లు సమాన హక్కు ఉంటుందని తెలిపారు.భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,రుద్రంగి రవి,కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ అధ్యక్షులు కరీముల్లా బేగ్,అనంతుల యాదగిరి,నాగుల వాసు,ఆలేటి మాణిక్యం,అయూబ్ ఖాన్,సిరివెళ్ల శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన రుణ సదుపాయం అందించడం అభినదనియం ఎస్బీఐ జీఎం

**కోదాడ టౌన్, మార్చి 21 ( ప్రజా జ్యోతి):** ఖాతాదారులకు మెరుగైన రుణ సదుపాయం అందించడంలో కోదాడ ఎస్బీఐ బ్రాంచ్ మంచి ఫలితం సాధించడం పట్ల ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ జీఎం ప్రకాష్ చంద్ర బారోరా అభినందించారు. పట్టణ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో గల ఎస్బీఐ బ్రాంచ్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.  ఖాతాదారులతో సఖ్యతతో మెలిగి రుణ విభాగంలో అత్యుత్తమ స్థానం సంపాదించినట్లు తెలిపారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రీజనల్ మేనేజర్ ఉపేంద్ర బైకేర్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వంశీ కృష్ణ, నరేష్, సాయి కృష్ణ, లక్ష్మణ్, సూర్య తేజ, శైలజ, సౌజన్య, అపర్ణ, భవాని, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యశాఖ కార్మికులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



**నిడమనూరు,మార్చి 21(ప్రజాజ్యోతి):** మత్స్యశాఖ కార్మికులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని ముప్పారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కోట్ల సైదయ్య, అన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ  అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మత్స్యశాఖ కార్మికులను ముందస్తుగా నిడమనూరు ఏఎస్ఐ రమేష్ ,పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు .ఆయన వెంట ఉప సర్పంచ్ గుండు నరసింహ,కార్యదర్శి మంగెనపల్లి మల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ మర్రి శ్రీను లను ఉన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.



**చిట్యాల మార్చి 21(ప్రజా జ్యోతి)బీ**ఆశా వర్కర్లకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల లోనే పద్దెనిమిది వేల రూపాయల పిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగుల జయమ్మ డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని పి హెచ్.సి ముందు ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్ల లెప్రసీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు.ఈ ధర్నా కు బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు పోశబోయిన సైదమ్మ,పుష్పలత,బాగ్యమ్మ, లక్ష్మి, రేణుక,నీరజ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దు

**రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి**




**కోదాడ టౌన్ ,మార్చి 21 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని, దేశ ప్రగతికి మీరే మూల స్తంభాలని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి, పదవ తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించాలని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం పది పరీక్షల సందర్భంగా రేస్ అకాడమీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి విద్యార్థి నిరంతరం కష్టపడుతూ, ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి కోదాడ పట్టణానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ బోధనలో భాగంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రేస్ ఐఐటి కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ స్వేచ్ఛా రెడ్డి, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె శివ శంకర్., తాటికొండ శ్రీనివాస్, వెంకట్, బెల్లంకొండ కాశయ్య రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, నాగేశ్వరరావు త్రివేణి , ప్రత్యూష , తదితరులు పాల్గొన్నారు.

# చద్దన్నం తింటే సంపూర్ణ ఆరోగ్యం



**సూర్యాపేట టౌన్,మార్చి 21(ప్రజాజ్యోతి):**ప్రతిరోజు చద్దన్నం తినడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని,సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని మన చద్దన్నం ఫ్రాంచైజ్ నిర్వాహకులు డాక్టర్ భాస్కర్ పసల,ఎస.క్రాంతి కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గ్లోబల్ హీలింగ్ సెంటర్ ముందు వారు మన చద్దన్నం ఫ్రాంచైజ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చద్దన్నంతో ఏ కాలంలోనైనా మేలే జరుగుతుందని,ఎండాకాలలో మరింత బాగా ఉపయోగపడుతుందన్నారు.చద్దన్నం పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుందని తెలిపారు.పేగులను ఆరోగ్యంగా ఉంచటంతో పాటు రోగ నిరోధకశక్తిని కూడా పెంపొందిస్తుందని చెప్పారు.శరీరానికి మంచి బలాన్ని అందిస్తుందన్నారు.గుండె,ఎముకల ఆరోగ్యానికి,బరువు తగ్గటంతో పాటు జీర్ణక్రియల సమస్యలు తగ్గుతాయని అన్నారు.మనం తినే ఆహారమే మన ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలన్నారు.తమ వద్ద నాచురల్ ఆహార పదార్థాలు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వై.గిరి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం తోనే విషయ పరిజ్ఞానం

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి, డిఎస్పీ రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):**పుస్తక పఠనంతోనే విషయ పరిజ్ఞానం పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,డిఎస్పి రాజశేఖర్ రాజు లు అన్నారు. నవ తెలంగాణ పబ్లికేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం చదవడం అలవాటు చేసుకోవడం వల్ల విషయ పరిజ్ఞానంతో పాటు విజ్ఞానం అందుతుందని చెప్పారు. గతంలో మేధావులు పుస్తకాలను చదివివారని వాటి ద్వారా నేర్చుకున్న విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరిచే వాళ్ళని చెప్పారు. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక పుస్తక పఠనం మర్చిపోయారని చెప్పారు. గూగుల్ యాప్ ద్వారా అన్ని విషయాలను క్లుప్తంగాతెలుసుకుంటున్నారని, దాని ద్వారా పూర్తి సమాచారం తెలుసు కోలేకపోతున్నారన్నారు. పుస్తకాలలోనే పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు ఉపయోగపడే పుస్తకాలు నవతెలంగాణ లో దొరుకుతాయన్నారు. యువకులకునిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పట్టణ ప్రజల సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, ఎండి అంజాద్, లక్ష్మీనారాయణ, డా. జె రాజు, కిరణమ్మ యి, మాధవ రెడ్డి, నవతెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఎండి ఆయూబ్, డివిజన్ ఇంచార్జీ చాడ శ్రీనివాస్ రెడ్డి రిపోర్టర్ వాడ పల్లి రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, బుక్ హౌస్ ఇంచార్జీ రఘువరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా నకిరెకంటి సునీత



**చిట్యాల మార్చి 21(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల భవనం నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పురస్కారాలు అందజేయడం జరిగింది.అందులో భాగంగా ఐసిడిఎస్ ఉత్తమ సూపర్వైజర్ గా నకిరేకంటి సునీత ఐసిడిఎస్ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆమెకు ఉత్తమ సూపర్వైజర్ గా అవార్డు జిల్లా సంక్షేమ అధికారికి కృష్ణవేణి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి ఏసి డిపో వెంకటమ్మ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# 28న ఆలేరు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పాదయాత్ర

**ఆలేరు, మార్చి 21(ప్రజాజ్యోతి)**: ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తెలిపారు.శుక్రవారం ఆలేరు పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనంలో జరిగిన సిపిఎం పట్టణ జనరల్ బాడీ సమావేశం వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కల్లూరి మల్లేశం మాట్లాడుతూ, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, బీడీ కార్మికుల పెన్షన్లు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందక ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మౌలిక వసతుల క్షీణతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఆలేరు పట్టణ అభివృద్ధిపై పూర్తి విఫలమైందని, ప్రజలకు కావాల్సిన వంద పడకల ఆసుపత్రి, ఆలేరు రెవెన్యూ డివిజన్, గంధమల్ల రిజర్వాయర్, ఆలేరు పెద్దవాగు బ్రిడ్జి వెడల్పు, వరద కాలువ నిర్మాణం, హై లెవెల్ బ్రిడ్జిలు, చెరువుల రక్షణ, డంపింగ్ యార్డ్, మున్సిపాలిటీకి భవనం, కోర్టు భవనం, మురుగు కాలువల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలు పరిష్కరించలేదని మల్లేశం పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ఆపై మార్చి 29న మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వివరించారు. ప్రజలు స్వయంగా చైతన్యంతో



ముందుకు వచ్చి, తమ హక్కుల కోసం జన చైతన్య పాదయాత్రలో పాల్గొనాలని సిపిఎం తరఫున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇగ్బాల్, మోరిగాడి రమేష్, మోరిగాడి చంద్రశేఖర్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, మోరిగాడి అశోక్, చెన్న రాజేష్, అంజయ్య, చెక్క పరశురాములు, మొరిగాడి లక్ష్మణ్, ఘనగాని రాజు, వడ్డెమాన్ విప్లవ్, కటకం సుదర్శన్, మోరిగాడి స్వరూప, ఐలి చంద్రకళ, మైలారం కళ్యాణి, రచ్చ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్న మోడీ సర్కార్

**- ఒకే దేశం- ఒకే భాష-ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీ**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి)**:కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు,సమాజానికి ఎలాంటి ఉపయోగం లేని విధానాలను అవలంబిస్తూ,ఒకే దేశం ఒకే భాష ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని మధ్యయుగాల వెట్కపు తీసుకెళ్తున్నాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ లో సిపిఎం జిల్లా కమిటీ మరియు మండల కార్యదర్శిల సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబి స్తూ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు.బిజెపియేతర రాష్ట్రాలపై కక్ష గట్టి అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుందని అన్నారు.రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్రమే పెత్తనం చేయాలని చూస్తుందన్నారు.పెరుగుతున్న ధరలను,నిరుద్యోగాన్ని అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు కోసం పోరాడిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రైతాంగం ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే బుల్లోజర్లతో రైతాంగ ఉద్యమాన్ని అణగదొక్కుతుందని అన్నారు.రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయకపోవడం దుర్మార్గం అన్నారు.కార్మిక రంగంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికుల హక్కులు నిర్వీరమవుతున్నాయని అన్నారు.కులం పేరుతో మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టె విధానాలను విడనాడాలని అన్నారు.బలవంతంగా హింది భాషను అన్ని రాష్ట్రాల ప్రజలపై రుద్దాలని చూస్తుందని అన్నారు.దక్షిణాది రాష్ట్రాలలో డిలిమిటేషన్ పేరుతో పార్లమెంట్ సీట్ల సంఖ్యను కుదించే ఆలోచనలు విరమించుకోవాలని అన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు ఏజెండాగా పనిచేస్తుందని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో ఇచ్చిన ఆరు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు.ఖజానాలో నిధులు లేవని దాని వల్ల ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిన విషయం తెలిసి కూడా ఎన్నికల హామీలు ఇచ్చి వాటిని అమలు పరచడంలో చిత్తశుద్ధి లేదని అన్నారు.15 మాసాల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుందని,ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగించడం లేదని అన్నారు.బీసీ రిజర్వేషన్ లు,ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదించడం వరకే పరిమితం కావద్దని చిత్తశుద్ధితో వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు రాబట్టకుండా ఉత్సవ విగ్రహాలుగా మిగిలారని అన్నారు.ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిన కేంద్ర మంత్రులు,ఎంపీలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్ర విభజన హామీల అమలు చేయడానికి కేంద్ర మంత్రులు చొరవ చూపడం లేదని తెలిపారు.ఇటీవల ఉత్తర తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలతో బీజేపీ గెలిచిందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని,వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు,బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,పల్లె వెంకట్ రెడ్డి, షేక్ యాకొబ్, దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,పాండు నాయక్, మిట్టగడుపుల ముత్యాలు,షేక్ సైదా,బెల్లంకొండ సత్యనారాయణ,జూలకంటి విజయలక్ష్మి,బచ్చలకూరి స్వరాజ్యం వీరబోయిన రవి,ధనియాకుల శ్రీకాంత్,పార్టీ మండల కార్యదర్శిలు రాపోలు సూర్యనారాయణ,వజ్జె శ్రీను,పోసనబోయిన హుస్సేన్,గుంజ వెంకటేశ్వర్లు ,సాయికుమార్,నాగటి చిన్న రాములు,బాలు నాయక్ దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పది పరీక్షలు : 100శాతం హాజరు

**చిట్యాల మార్చి 21 (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చిట్యాల మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తొలి రోజు పరీక్షలకు 433మందికి గాను 433 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి పానుగోటి సైదా నాయక్ తెలిపారు. పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్ గ్రో హై స్కూల్, న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లలో పరీక్షల నిర్వహించారు. ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఇన్చార్జి అధికారులు విద్యార్థులను పూర్తిస్థాయి తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరిగింది.

# మెగా ఉచిత వైద్య శిబిరం లో 1200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

- ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి
- 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి):**ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్,టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్,45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వా రు ప్రారంభించి మాట్లాడారు.నేటి ఆధునిక యుగంలో డబ్బు కన్నా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం కొరకు తమ వంతు సహకారంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని ప్రజలంతా నమ్ముతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ ఉదయం కానీ సాయంత్రం కానీ అరగంట పాటు వ్యాయామం చేసేలా దినచర్యని రూపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలు వ్యాధులకు సంబంధించిన 18స్టాల్స్ ఏర్పాటుచేసి 1200 మందికిఉచిత వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్ లయన్స్ క్లబ్ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు,దేవి రెడ్డి రవీందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,దూలం నగేష్,కర్నాటి సురేందర్,కుమ్మరి కుంట్ల లింగయ్య,తల్లాడ రామచంద్రయ్య ,బెజగం ఫణి,సింగిరి కొండ ప్రదీప్,పావని యాదగిరి,బజ్జూరి శ్రీనివాస్,కుక్కడపు బిక్షం,ఇస్మాయిల్ సందీప్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఖో-ఖో పోటీలకు ఎంపికైన వెంకటాద్రిపాలెం వాసి బచ్చలకురి శివ



**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):** ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి ఖో -ఖో పోటీలకు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బచ్చలకూరి శివ ఎంపికయ్యాడు. దేవరకొండ మండలం పడమటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బచ్చులకురి శివ ఇటీవల జనవరి నెలలో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఖో-ఖో ఫైనల్ సెలక్షన్ లో నల్గొండ జిల్లా తరఫున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక అయ్యానని శివ శుక్రవారం తెలిపారు . న్యూఢిల్లీ లోని వినయ్ మార్గ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో ఈ నెల 21 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర సివిల్ ఎంప్లాయిస్ పురుషుల ఖో-ఖో జట్టు తరఫున పాల్గొంటున్నట్లు శివ తెలిపారు. శివ జాతీయ జట్టుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేశారు.

# మస్జీద్ ఏ చౌక్ లో ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథిలుగా పాల్గొన్న గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ**

**బి ఆర్ ఎస్ యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్**



**భువనగిరి,మార్చ్ 21 (ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణం లోని స్థానిక మస్జీద్ ఏ చౌక్ లో ముజఫ్ఫర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసం లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషంకర మని తెలిపారు.అదే విధంగా వీలైనంత వరకు నిరు పేదలను ఆదుకోవాలని ఎక్కువ శాతం దాన ధర్మాలు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో సైఎద్ వాసిమ్ జావీద్,అక్తర్, మొయిన్. నజీమ్, నదీమ్. తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం యువత సద్వినియోగం చేసుకోవాలి...



**హాలియా,మార్చి21(ప్రజా జ్యోతి) :** నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని అర్హులైన ప్రతి ఒక్కరు పథకాన్ని వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటగిరి ఒకటి కింద రూ 1 లక్ష రూపాయలు రుణ సదుపాయం పొందిన వారికి 80% రాయితీ లభిస్తుందని, కేటగిరి రెండు కింద రెండు లక్షలు రూపాయలు రుణం పొందిన వారికి 70% రాయితీ లభిస్తుందని తెలిపారు.కేటగిరి మూడు కింద రూ.2 లక్షల నుంచి మూడు లక్షల లోపు రుణం పొందిన వారికి 60 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం కోసం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఉపాధి కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 5వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ రుణంతో. ఉపాధి పొందాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



**కోదాడ టౌన్ ,మార్చి 21 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చామన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు,బాలే బోయిన ఏడుకొండలు,పులి సులోచన రావు ,పులి రాజారావు , వేనేపల్లి నరసింహారావు, పోతురాజు నరసయ్య, కన్నెబోయిన సింగరయ్య, బలబోయిన రామారావు, ఎలమర్తి వెంకటనారాయణ, కలకొండ గోపాలరావు, కాసాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సకల దేవతల కొలువు గోమాతలోనే



**సూర్యాపేట టౌన్,మార్చి 21(ప్రజాజ్యోతి):**హిందూ ధర్మ శాస్త్ర ప్రకారం సకల దేవతలు గోమాతలోనే కొలువై ఉన్నారని గోమాతను పూజించినట్లయితే సకల దేవతలను పూజించినట్లేనని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు,మొబైల్ అసోసియేషన్ నాయకులు శ్రీ రాఘవేంద్ర మొబైల్ వరల్డ్ యజమాని యర్రమల్ల ప్రసాద్ సంగీత తెలిపారు.శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గోమాతకు ఆహారాన్ని అందించి పూజలు నిర్వహించారు. ఏ ప్రాంతంలో నైతే గోవును పూజిస్తారో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. పూర్వకాలంలో ప్రతి ఇంట గోవును పోషించే వారిని తెలిపారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గోమాతను పూజించాలి అన్నారు.

# టూ టౌన్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన జె. సోమనర్సయ్య




మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ టూ టౌన్ సి ఐ గా జె. సోమనరసయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న పి. నాగార్జున ఐ జి ఆఫీస్ కు అటాచ్ కాగా, ఆయన స్థానంలో నల్గొండ సిసిఎస్ లో పనిచేస్తున్న సోమ నరసయ్య బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది, ప్రజల సహకారంతో టూ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణ కు కృషి చేస్తానన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**చౌటుప్పల్ మార్చి 21 ( ప్రజా జ్యోతి ) :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని చౌటుప్పల్ ఎమ్మార్వో హరి కృష్ణ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ కార్యాలయం లో 71 మంది లబ్ధిదారులకు రూ.71,08,236 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మార్వో అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పబ్బు రాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరాన్ని రైతులందరూ వినియోగించుకోవాలి



**కోదాడ టౌన్, మార్చి 21 (ప్రజా జ్యోతి):**కోదాడ మండలం రెడ్లకుంట్ల గ్రామంల నందు వ్యవసాయ మార్కెట్ శాఖ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసినటువంటి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా వెటర్నరీ డాక్టర్. శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీర్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ మాట్లాడుతూ.. పాడి పశువుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే కోదాడ వ్యవసాయ మార్కెట్ పశువుల సంత అభివృద్ధి కొరకు ముందుకు నడిపించడానికి గురువారం మరియు ఆదివారం సంతను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. దీనిని ప్రతి ఒక్క నియోజకవర్గ పాడిపశువు రైతులందరూ వినియోగించుకోవాలని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పారావు లీల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనకాల నాగేశ్వరావు, మల్లెల పుల్లయ్య బిక్షం, మార్కెట్ డైరెక్టర్ కొనుగుంట్ల శ్రీనివాసరావు, సెక్రటరీ రాహుల్ సాబ్, మల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, వీరబాబు, పాల్గొన్నారు.

# నేర నిర్ధారణలో సీసీ కెమెరాలు కీలకం

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వారిని సన్మానించిన ఎస్సై




**దామరచర్ల, మార్చి 21,( ప్రజాజ్యోతి ):** ఒక్క సీసీ కెమెరా వందమందితో సమానం అన్నారు వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి. శుక్రవారం నేరచేదనులు సహాయకారిగా ఉపయోగపడ్డ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న మండలంలోని కొండ్రాపోలు గ్రామానికి చెందిన ఇరువురు షాపు యజమానులను సన్మానించారు. ఈనెల 11న కొండ్రపోలు గ్రామానికి చెందిన కుంకునూరి నరసింహారావు గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఈ కేసు చేదన లో భాగంగా వాహనాన్ని గుర్తించేందుకు సైదా నాయక్ కిరాణా షాప్, కటకం జనార్దన్ రెడ్డి ఫర్టిలైజర్ షాప్ ల సీసీ కెమెరాలు లోని దృశ్యాలను గుర్తించి వాహనాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.నేను సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటానంటూ ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చినట్లయితే, నేర నిరూపణ సాధ్యమవు తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఎస్ఐ ఉట్కూరి నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# నిడమనూరు ప్రాథమిక..

# వైద్యశాలకు సుస్తి

- -వర్షం కురుస్తుదంటేనే విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది ఆందోళన
- -స్లాబ్ పెచ్చులు ఊడి ఇనుపరాడ్లు దర్శనమిస్తున్న వైనం..
- -వైద్యశాల గోడల నెర్రికల్లో మొలిచిన రావిచెట్లు
- - విధులు నిర్వహించేందుకు భయాందోళనలు చెందుతున్న సిబ్బంది
- -నూతన ఆరోగ్య కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభం చేయాలని పలువురు డిమాండ్
- - ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు




**నిడమానూరు, మార్చి 21(ప్రజాజ్యోతి) :** ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని కలిగించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి నిర్మించినప్పటికీ నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. 2001లో అప్పటి హెూం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 10 పడకల ఆస్పత్రిని నిడమానూరులో ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనానికి గత నాలుగేళ్ల క్రితం మరమ్మతులు చేసినప్పటికి వైద్యశాల ప్రధాన ద్వారానికి లోపలి భాగంలో ముందు ,హాల్ లోపల ఎక్స్‌రే రూమ్‌లో పెచ్చులు ఊడి పడుతున్నాయి. అదేవిధంగా ఆపరేషన్ థియేటర్ తో పాటు , స్టోర్ రూంలల్లో పెచ్చులు ఊడి ఇనుపరాడ్ దర్శనమిస్తుతున్నాయి. మరమ్మతులకు నిధులు మంజూరు చేసినా నాసిరకంగా పనులు చేయడం వల్లన పూర్తిగా గోడలు బీటలువారడంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు భయాందోళనలు చెందుతున్నారు. అలాగే సిబ్బంది కోసం నిర్మించిన మరుగుదొడ్లు కూడా శిధిలావస్థకు చేరుకోని వినియోగంలో లేకపోవడంతో మహిళా సిబ్బంది అత్యవసర సమయంలో మలమూత్ర విసర్జనలకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో ఏ సమయంలో కూలిపోతుందోనని సిబ్బంది వాపోతున్నారు.ఆసుపత్రి పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో రోగులు ఆసుపత్రికి రావడానికి భయపడుతున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించి 04 సబ్‌సెంటర్లు ఉన్నప్పటికీ అన్ని సబ్ సెంటర్లు సుదూర ప్రాంతాల్లో ఉండటంతో వారు వచ్చి ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు నిరాకరిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.ఇది ఇలా ఉంటే...ఆసుపత్రి గోడలు బీటలు బారీ ఆనెర్రికల్లో రావి చెట్లు మొలిచాయి...వాటి వల్లన ఆరోగ్య కేంద్రానికి పెను ప్రమాదం పొంచి ఉన్నది పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నూతన ఆరోగ్య కేంద్రం





మంజూరు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**-నూతన వైద్యశాల భవనం నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరలో ప్రారంభించాలి..డాక్టర్ అరవింద్,నిడమనూరు,వైద్య అధికారి**

నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 2001లో అప్పటి హెూంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ వైద్యశాల భవనం నేడు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. వైద్యశాల భవనం స్లాబ్ పెచ్చులు ఊడి ఇనుపరాడ్ దర్శనమిస్తున్నాయి.అదేవిధంగా వర్షం కురిస్తే సమయంలో వైద్యశాలలో సిబ్బంది ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని సిబ్బంది, రోగులు భయాందోళనకు గురవుతున్నారు .ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించి నూతన వైద్యశాల భవనం నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించాలని కోరారు...లేదంటే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.



# ఉచిత త్రాగునీరు చలివేంద్రం ప్రజల దాహార్తి తీర్చుతుంది

## చలివేంద్రం ను ప్రారంభించిన తాహసిల్దార్ దయానంద్

**తుంగతుర్తి, మార్చి 21,(ప్రజా జ్యోతి)** చలివేంద్రం అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడిన ఉచిత మంచినీటి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్ శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మార్వో ప్రారంభించి మాట్లాడారు. కొత్త మట్టికుండలలో మంచి నీటిని నింపడం వలన ఈ నీరు చల్లగా ఉంటుందని, ప్రజలకు ఎక్కువగా దాహం వేసే ఈ వేసవికాలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎక్కువగా వేచి ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జయ లాబరేటరీస్ పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

**- పరిశ్రమ వెనక భాగంలో ఊరుతున్న వ్యర్ధజలాలు కనిపించకుండా కప్పు ఏర్పాటు**









**చౌటుప్పల్, మార్చి 21 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామం పరిధిలో ఉన్న శ్రీ జయ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసి వేయాలని కోరుతూ బాధిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. పరిశ్రమ చేస్తున్న కాలుష్యం, పిసిబి అధికారుల నిర్లక్ష్యం గురించి అంతమ్మగూడెం గ్రామానికి చెందిన రైతులు గుమ్మి దామోదర్ రెడ్డి, గుమ్మి నరేందర్ రెడ్డి, వస్పరి నరసింహ తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం వాదనలు జరిగాయి. గత మూడు సంవత్సరాలుగా గ్రామస్తులు పరిశ్రమ కాలుష్యం గురించి పిసిబి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ, పరిశ్రమల యాజమాన్యంతో అవగాహన కుదుర్చుకున్న పిసిబి అధికారులు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పరిశ్రమలకు కాలపరిమితి తో కూడిన షరతులు విధిస్తూ తాత్కాలిక అనుమతులు ఇస్తున్నారు. పరిశ్రమల యాజమాన్యం గత అక్టోబర్ 2020 నందు క్లోజర్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ పరిశ్రమ యధావిధిగా నడిపారు. రసాయన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వదిలేసినప్పటికీ గ్రామస్తులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా కంటి తుడుపు చర్యగా రికార్డుల ప్రకారం క్లోజర్ ఆర్డర్ ఇస్తూ పరిశ్రమ నడిచినా, పిసిబి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. పరిశ్రమ కాలుష్యం పైన ఎన్జీటీ నందు విచారణ జరుగుతున్నప్పటికీ, ఎన్జీటీ కి నివేదికలు అందజేయాల్సిన పిసిబి అధికారులు పరిశ్రమ యాజమాన్యం ప్రలోభాలకు గురై, సరైన నివేదికలు అందజేయడం లేదు. పరిశ్రమ లోపల బయటకు కనపడకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి రసాయన వ్యర్థాలను వదిలివేస్తున్నందున భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమవుతున్నాయి.పరిశ్రమ వెనుక భాగంలో ఉన్న ట్రెంచ్ నందు గత మూడు సంవత్సరాలుగా రసాయన వ్యర్ధాలు ఊరుతూనే ఉన్నాయి. గత డిసెంబర్ 23న కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించిన తర్వాత కూడా పరిశ్రమ యాజమాన్యం రసాయన వ్యర్థాల నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రసాయన వ్యర్థాలను తరలించి మూసీ నదిలో వదిలివేయుటను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిశ్రమ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొనుటకు క్రిమినల్ కేసులు పెట్టకుండా, ఈనెల 1న ఫిర్యాదుదారుల ఒత్తిడి మేరకు తాత్కాలికంగా క్లోజర్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ, రాత్రి సమయంలో పరిశ్రమ నడుపుతున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గత 2022 సంవత్సరం నందు రసాయన వ్యర్థాలను తరలించి స్పెక్ట్రా కెమ్ పరిశ్రమ వద్ద అధిక సంఖ్యలో డ్రమ్ములలో రసాయన వ్యర్థాలను వదిలేసినా, ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ట్యాంకర్ ద్వారా తరలించి వదిలేసినా, రాత్రి సమయంలో మినీ వాహనాలు ట్యాంకర్ల ద్వారా రసాయన వ్యర్థాలను తరలించి మూసీ నదిలో వదిలినా, పిసిబి అధికారులు చర్యలు తీసుకోని కారణంగానే రైతులు హైకోర్టును ఆశ్రయించారు. పరిశ్రమలు ఇచ్చే తాయిలాల ప్రలోభాలకు గురైన కొంతమంది స్వార్థం కారణంతో, గ్రామస్తులు ఐకమత్యంగా లేకపోవడాన్ని అనుకూలంగా మార్చుకున్న పరిశ్రమ యాజమాన్యం విపరీతమైన కాలుష్యానికి పాల్పడుతున్నారు.దీంతో కాలుష్య కారక పరిశ్రమలపై, సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన








**చిలుకూరు మార్చి 21 (ప్రజా జ్యోతి):** ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు ఎస్ఐ రాంబాబు మండల కేంద్రంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులు, అన్ లైన్ బెట్టింగ్ లపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, ఆన్ లైన్ బెట్టింగ్, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఆడపిల్లలు మహిళలు ఆకతాయిలా వేధింపులకు గురైనట్లయితే షీ టీం నెంబర్ 8712686056 ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయెుద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారుయువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్ వర్డ్ పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు చిలుకూరు మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జ్యోతీ, కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య,చారి, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యాద్గార్ పల్లి లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామ శివారులో శుక్రవారం అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్నట్టు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక లోడుతో వస్తున్న ఒక ట్రాక్టర్ ను ఆపి అనుమతి పత్రాలు చూపించమని అడుగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన గాదె రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ధోతిగూడెంలో బర్డ్ ఫ్లూ కలకలం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (ప్రజాజ్యోతి)**మండల పరిధిలోని దొతిగూడెం గ్రామంలో పౌల్ట్రీ ఫారంలో వారం రోజుల క్రితం కోళ్లు మృతి చెందటంతో వాటి నమూనాలను సేకరించిన అధికారులు హైదరాబాద్ లోని వెటర్నరీ బయోలాజికల్ ఇనిస్టిట్యూట్కు రీసెర్చ్ పంపించారు. పరీక్షలు చేసిన ప్రయోగశాల బృందం కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చినట్లుగా నిర్ధారించిందని యాదాద్రి జిల్లా పశు వైద్యాధికారి జానయ్య శుక్రవారం రోజున తెలిపారు. వెటర్నటీ అసిస్టెంట్ సర్జన్స్, ఆరోగ్య సిబ్బంది, పశు వైద్య సిబ్బంది. రెవెన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పౌల్ట్రీ ఫారాన్ని పరిశీలించారు. మిగతా కోళ్లను చంపేశారు. అనంతరం గుంత తీసి పూడ్చివేశారు. కోళ్లకు వైరస్ సోకిందని తెలియడంతో భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్



**మునగాల మార్చి 21 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు న్యూ ప్రజ్ఞ హై స్కూల్ నందు జరిగే పదవ తరగతి విద్యార్థుల పరీక్ష కేంద్రాలను మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎస్సై బి ప్రవీణ్ కుమార్ లు పరిశీలించారు. అనంతరం ఇన్విజిలేటర్లతో మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**మునగాల మార్చి 21 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం విజయ రాఘవపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో వేస్తున్న సిసి రోడ్డును మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ల సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు మంజూరు కావడం జరిగిందని ఆ నిధులతో మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీను మండల ప్రధాన కార్యదర్శి కొక్కు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి పిచ్చయ్య, మల్సూర్, సుంకరి రమేష్, మరియు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, గోదాటి నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

